టెండర్ నెం.6 దరఖాస్తు వెల రు.250/-

ఓం సాయి శ్రీ సాయి జయజయసాయి


**శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్**

**(రిజిష్టర్ నెం. 646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060**

**ఫోన్ నెం: 040–24066566; ఫ్యాక్స్ నెం. 040 – 24166566**

www.saisansthan.in


# ధుని కొరకు ఆవు పిడకలు సరఫరా చేయుటకు టెండర్ దరఖాస్తు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి అవసరమగు ఆవు పిడకలు సరఫరా చేయుటకు ఆసక్తి గల హోల్‌సెల్ మరియు రిటైల్ వర్తకదారుల నుండి సీల్డ్ టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల ఏజన్సీలు సంస్థాన్ P.R.O కార్యాలయములో రూ.250/- చెల్లించి దరఖాస్తు, మరియు నియమ నిబంధనల వివరములు పొందవచ్చు మరియు టెండరు ఫారములను ***సంస్థాన్ వెబ్‌సైట్*** www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. అట్టి టెండరు ధరఖాస్తుకి రూ॥ 250/-లు అదనంగా చెల్లించవలెను. పూర్తి చేసిన టెండరు దరఖాస్తులను సీల్ట్ కవరులో తేది: 31.03.2018 సా॥.4:00 గంటల లోపు సంస్థాన్ P.R.O కార్యాలయము నందు టెండర్‌బాక్స్‌లో వేయవలెను. అదే రోజు తేది.31.03.2018 శనివారము నాడు సా॥.5:30ని॥లకు ఈ టెండరు తెరువబడును. ఈ టెండర్, ఈ క్రింది నియమ నిబంధనలు లోబడి సమర్పించవలెను.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో, దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. ఆవు పిడకలు తేది. 01.04.2018 నుండి తేది. 31.03.2019 వరకు ఒక సంవత్సర కాలము వరకు (12 నెలలు) సరఫరా చేయవలెను.
3. ఆవు పిడకలు సరఫరా ప్రతి పదిహేను (15) రోజులకు ఒకసారి సరఫరా చేయవలెను.
4. కోరిన నాణ్యత ప్రమాణము మరియు తూకము తగిన ప్రమాణములలో లేని యెడల, లేక ఏదైనా ఇతర కారణముల వలన ఆవు పిడకలు సరఫరా తిరస్కరించినచో, సరఫరాదారులు తమ స్వంత ఖర్చుతో 24 గంటలలోపు తమ పంపిణీని వెనుకకు తీసుకొని వెళ్ళవలెను. లేనిచో అట్టి పంపిణికి సంస్థాన్ ట్రస్ట్ ఎటువంటి బాధ్యత వహించదు.
5. సరఫరాదారులు, ఫిక్స్‌డ్ ధరపై 12 నెలలు పాటు చేయవలెను సరఫరా చేయవలెను.

6. సరఫరాదారులు, కోట్ చేస్తున్న ధర, ఆవు పిడకల  సంచులు, సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్ వద్దకు సరఫరా, హమాలి, ట్యాక్స్‌లు, బ్యాంక్ ఛార్జిలు మరియు ఇతర ఏదెనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి.
7. సంస్థాన్ ట్రస్ట్ వారు, పర్చేజ్ ఆర్డరు ఇచ్చిన **48** గంటలలోపు, సంస్థాన్ ట్రస్ట్ కార్యాలయ పనివేళలలో ఆవు పిడకలు  సరఫరా చేయవలెను.
8. సరఫరా అయిన సమయములో ఖచ్చితంగా నాణ్యత మరియు కొలతలను సరి చూసుకొని, ఆవు పిడకలు  అందినట్టుగా ట్రస్ట్ అధీకృత సిబ్బంది నుండి తగిన రశీదు (DC)  పొందవలెను. అత్యవసర సమయములలో నాణ్యత **24** గంటలలోపు తెలిపే అధికారం సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది.
9. సంస్థాన్ ట్రస్ట్ వారు ఆవు పిడకలు  ముట్టినట్టుగా ఇచ్చిన రశీదు (DC) తో నిర్దేశించిన నిర్ణీత బిల్లును సంస్థాన్ ట్రస్ట్ వారికి ఇచ్చిన **10** పనిదినములలో, వారికి చెల్లించవలసిన మొత్తము అకౌంట్ పేయి చెక్కు లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా సంస్థ పేరుమీద పెక్కము మొత్తము చెల్లించబడుతుంది.
10. సరఫరా దారులు తమకు నిర్దేశించిన సమయము (**48** గంటల నుండి – **7** రోజుల వరకు) లోపల నిర్దేశించిన ప్రమాణముతో సరఫరా చేయనిచో, సరఫరా మొత్తం దరలో **10%** ధరను అపరాధ రుసుంగా మినహాయించబడుతుంది.
11. నిర్దేశించిన తేదికి **7** రోజులలో నిర్దేశించిన ప్రమాణములతో ఆవు పిడకలు  సరఫరా చేయలేకపోయినచో సరఫరా సంస్థవారి కాంట్రాక్టును ఎటువంటి నోటీసు లేకుండా రద్దుచేసె అధికారం, ట్రస్ట్ బోర్డుకు ఉంటుంది. అటువంటి సందర్భములో వారి EMDను స్వాదీన పరుచుకొనుటకు మరియు కనిష్టంగా **3** సంవత్సరాలు సంస్థాన్ ట్రస్ట్‌కు ఎటువంటి సరఫరా చేయకుండా నిరోధించుటకు సంస్థాన్ ట్రస్ట్ అధికారము కలిగి ఉంటుంది.
12. సంస్థాన్ ట్రస్ట్ వారు, సరఫరా సమయము, నాణ్యతలో మరియు ఏదెనా ఇతర చట్ట విరుద్దమెన విషయములలో సరఫరాదారు పాల్గొన్నచో, కాల పరిమితితో సంబంధం లేకుండా సరఫరా సంస్థను తొలగించే సర్వ అధికారములు కలిగియున్నారు. అట్టి సందర్భములలో EMDసొమ్మును తిరిగి ఇవ్వబడదు మరియు సరఫరాదారుని యొక్క ఎటువంటి ఆక్షేపణలు అంగీకరించబడవు.
13. సరఫరా మరియు నాణ్యత విషయములలో ఎటువంటి రకమెన నిబంధననెనా విధించే హక్కు సంస్థాన్ ట్రస్ట్ కలిగి ఉంటుంది
14. సంస్థాన్ ట్రస్ట్‌తో చేయబడు లావాదేవీలు లిఖిత పూర్వకంగా చేయవలెను. మౌఖిక ప్రతిపాదనలు చెల్లుబాటు కావు.
15. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.

16. టెండర్‌లో పాల్గొనదలచిన సంస్థలు నిర్ణీత నమూనాతోపాటు E.M.D రూ. **1000/-** (రూపాయలు ఒక వేయి మాత్రమే) డిమాండ్ డ్రాఫ్ట్ ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది జతపరచవలెను.
17. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తులకు రు.**250/-** (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్*** వారి పేరున పొంది దరఖాస్తు రుసుం కొరకు అదనంగా జతపరచవలసి ఉంటుంది.
18. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులలోను ఆమోదింపబడవు.
19. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్‌దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది. ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు EMD డిపాజిట్‌గా ఉంచబడుతుంది.
20. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్ధుడై ఆవు పిడకలు సరఫరా చేయగలమని సంస్థ హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.
21. టెండర్ దారుని యొక్క సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబంధనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశము ట్రస్ట్‌బోర్డు కలిగి ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.
22. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.
23. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.

కార్యవర్గము

ఓం సాయి		శ్రీ సాయి		జయజయ సాయి


**శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్**

**(రి.నెం.646/92)**

**దిల్‌సుఖ్‌నగర్, హైద్రాబాద్-500 060**

**ఫోన్: 24066566**

www.saisansthan.in


# ధుని కొరకు ఆవు పిడకలు సరఫరా చేయుటకు టెండర్ దరఖాస్తు.

| |
|---|
| ఏజెన్సి యొక్క యజమాని/ పాస్ సైజు ఫోటో పాస్ పోర్టు సైజు |

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
   (కాపీ జతపరచవలెను)
4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
   (కాపీ జతపరచవలెను)
5. ధరావత్తు మొత్తం
   రూ.________________
   డి.డి. నెం.___________
   తేది: ________________
   బ్యాంక్ : _________________
   శాఖ : _________________
   చెల్లుబాటు అగు తేది:
6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ____________________________
   అకౌంట్ దారుని పేరు _______________________________________________
   బ్యాంక్ పేరు _______________________________
   బ్యాంక్ బ్రాంచ్ పేరు _________________________

**IFSC Code. ______________________________**

**(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)**

**నేను/మేము పైన్న పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, ఆవు పిడకలు సరఫరా విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి నియమ నిబందనలకు లోబడి సరఫరా చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.**

తేది: సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

చిరునామ:

ఫోన్ నెం:

## సరఫరా చేయవలసిన ఆవు పిడకలు వివరములు

***(హమాలి, సరఫరా, రవాణా, ట్యాక్స్‌లు, మరియు ఇతర ఏదైనా ఖర్చులు మొత్తం కలుపుకొని ఉండాలి).***

| క్రమ సంఖ్య | పేర్లు | క్వాలిటి | పరిమాణము | **ధర** |
|---|---|---|---|---|
| **1** | ఆవు పిడికలు | ఎండినవి | **100 కి** | |
| **2** | ఆవు పిడికలు | ఎండినవి | **1000 కి** | |

తేది:

సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

ఫోన్ నెం.